
# అభివృద్ధిలో తెలంగాణ నంబర్‌వన్

- దేశంలో ఎక్కడాలేని విధంగా సంక్షేమ పథకాల అమలు
- సీఎం కేసీఆర్ పాలనలో పెరిగిన తలసరి ఆదాయం
- బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి



నమిలిగొండలో కడియంను పూలదండతో అభినందిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 7 : అభివృద్ధిలో తెలంగాణ నంబర్‌వన్‌గా నిలిచిందని స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని తానేధార్‌పల్లి, విశ్వనాథపురం, నమిలిగొండ, పాంనూర్, చాగల్లు, రాఘవాపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. గ్రామాలకు వచ్చిన కడియం శ్రీహరికి గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరై అపూర్వ స్వాగతం పలికారు. గ్రామాల్లో గ్రామ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశాలకు కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణలో ఆదాయం పెరిగిందని, పెరిగిన ఆదాయాన్ని ప్రజలకు అందించాలనే లక్ష్యంతో బడుగు, బలహీణ వర్గాలను దృష్టిలో పెట్టుకుని సీఎం కేసీఆర్ ఎన్నికల మ్యానిఫెస్టోను రూపొందించారని తెలిపారు. అంతే కాకుండా నియోజకవర్గానికి అదనంగా వెయ్యి దళిత బంధు, అదనంగా మరో మూడు వేల గృహలక్ష్మి ఇండ్లు ఇస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారని, వాటి ద్వారా నియోజకవర్గంలో అధికంగా పథకాలు అందించి ఆదుకుంటానని కడియం శ్రీహరి తెలిపారు. కరెంట్, సాగు, తాగు నీటి కష్టాలను పోగొట్టి సంక్షేమ పథకాలను అందిస్తూ అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటున్న బీఆర్ఎస్‌కు అండగా నిలవాలని ఆయన కోరారు. ఈ నియోజకవర్గ ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదంతోనే ముప్పై ఏళ్లుగా రాజకీయంలో ఉంటూ ఉమ్మడి రాష్ట్రంలో మంచి గుర్తింపు తెచ్చుకున్నాను కానీ, మీకు తలవంపులు తెచ్చేలా ఎన్నడూ పనిచేయలేదన్నారు., శాయశక్తుల నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశానన్నారు. మళ్లీ ఆశీర్వదిస్తే ఐదేళ్లు అందుబాటులో ఉంటూ మీకు సేవ చేసుకుంటానన్నారు.



బతుకమ్మలతో కడియంకు స్వాగతం పలుకుతున్న మహిళలు

**బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అద్భుతం..**

రేవంత్ రెడ్డి సంతకంతో ప్రకటించిన కాంగ్రెస్ మ్యానిఫెస్టో కంటే.. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అద్భుతంగా ఉందని కడియం శ్రీహరి పేర్కొన్నారు. ఈ సమావేశంలో జడ్పీ చైర్మన్ సంపత్ రెడ్డి, కందుల రేఖాగట్టయ్య, జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి, బెలిదె వెంకన్న, మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల గణేశ్, మార్కెట్ వైస్ చైర్మన్ చల్లా చందర్ రెడ్డి, ఆకుల కుమార్, రైతు బంధు సమితి సభ్యులు తోట వెంకన్న, సొసైటీ డైరెక్టర్ చట్ల యాకయ్య, తోట సత్యం, సర్పంచ్‌లు గాదే చంద్రయ్య, తాటికొండ సురేశ్ కుమార్, అనుమాల మల్లేశం, ఉప్పలస్వామి, రేణుకారాములు, పోగుల సారంగపాణి, ఎంపీటీసీలు రజాక్‌యాదవ్, లలితా శ్రీనివాస్, గన్ను నర్సింహులు, గుర్రం రాజు, గ్రామ అధ్యక్షుడు రాజిరెడ్డి, కే హరికృష్ణ, నర్సింహ, మండల ప్రచార కార్యదర్శి ప్రభాకర్, మాజీ మండలాధ్యక్షుడు గట్టు రమేశ్, చేపూరి వినోద్, మాచర్ల కుమారస్వామి, మాచర్ల రఘురాములు, గట్టు చేరాలు, కనకం రమేశ్, పల్లె రవీందర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మునిగెల రాజు ముదిరాజ్

## శ్రీహరి గెలుపు కోసం అందరూ సమన్వయంతో పని చేయాలి

ధర్మసాగర్, నవంబర్ 7 : మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపు కోసం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అందరూ సమన్వయంతో పని చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు మునిగెల రాజు ముదిరాజ్ అన్నారు. మంగళవారం మండ లంలోని సోమదేవరపల్లె, దేవునూర్, రాపాకపల్లె, ధర్మసాగర్, గ్రామాల్లో బూత్ కమిటీ సభ్యులు, సమన్వయ కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వ హించా రు. ఈ సమావేశంలో బూత్ కమిటీ సభ్యులను, స్థానిక బీఆర్ఎస్ నా యకులను, పార్టీ కార్యకర్తలను సమన్వయపరుస్తూ ప్రభుత్వ పథకాలను బూత్ స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం చేపట్టేలా ప్రతి కార్యకర్త పని చేయాలన్నారు. కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించేలా, ఎవరి బూత్‌లో వారు పోటీతత్వంతో పని చేయాలన్నారు. ఈ సమావేశంలో డీసీసీబీ జిల్లా డైరెక్టర్ రాజేశ్వర్ రెడ్డి, జడ్పీటీసీ పిట్టల శ్రీలత, ఎంపీపీ నిమ్మ కవిత, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు, తాటికాయల గ్రామ సర్పంచ్ పెసరు రమేశ్, ఆయా గ్రామాల సర్పచ్‌లు ఎర్రబెల్లి శరత్‌చంద్రప్రసాద్, చిర్ర కవిత, తొట మంజుల, కందుకూరి విజయ, ఎంపీటీసీలు జాలిగపు వనమాల, బొడ్డు శోభ, లక్క సునీత, రైతు మండల కోఆర్డినేటర్ కరుణాకర్, మండల సమన్వ య కమిటీ సభ్యులు బొడ్డు ప్రభుదాసు, కర్ర సోమిరెడ్డి, చాడ నర్సింహారెడ్డి, పిట్టల సత్యనారాయణ, దంతూరి చంద్రశేఖర్, బొడ్డు వాసుదేవ్, కునూరు రాజు, ఆయా గ్రామాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కాగా, మండలంలోని ధర్మసాగర్, తాటికాయల, శాయిపేట, ముప్పారం, ధర్మపురం గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు కడియం శ్రీహరి గెలుపు కోసం ఇంటింటా ప్రచారం చేశారు.

# కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించాలి



రఘునాథపల్లి : మల్లంపల్లిలో ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ అజయ్, బీఆర్ఎస్ నాయకులు

రఘునాథపల్లి, నవంబర్ 7 : స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి గెలుపు కోసం మంగళవారం మండలంలోని కుర్చపల్లి, మల్లంపల్లి, అయ్యవారిగూడెం, గోవర్ధనగిరి, కంచనపల్లి, శివాజీనగర్, గబ్బెట, కోడూరు, రామన్నగూడెం, కన్నాయపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ, అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ ఈ నెల 30న నిర్వహించనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కడియం శ్రీహరి కారుగుర్తుకు ఓటువేసి మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. మూడోసారి సీఎంగా కేసీఆర్‌ను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని దానికి అనుగుణంగా ప్రచారం నిర్వహించాలన్నా రు. ఇప్పుడు అమలవుతున్న సంక్షేమ పథకాలు మరింతగా పెంపొందిస్తామని ప్రతి పేద కుటుంబాన్నికి రూ.5 లక్షలు, కేసీఆర్ ఆరో గ్య రక్ష రూ. 15 లక్షలకు పెంపుతో ఇతర పథకాలను పెంచనున్నట్లు వారు ఎన్నికల మ్యానిఫెస్టోలోని అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బొల్లం అజయ్, యూత్ మండలాధ్యక్షుడు హరీశ్ గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వారాల రమేశ్ యాదవ్, రైతుబంధు సమితి జిల్లా సభ్యులు మారుజోడు రాంబాబు, మాజీ ఎంపీపీ వై కుమార్‌గౌడ్, నాయకులు నామాల బుచ్చయ్య, ముసిపట్ల విజయ్, ముసిపట్ల అశోక్, వడ్లకొండ శివప్రసాద్, మడ్లపల్లి సునీత, రాజు, ఎండీ రంజాన్, కొడిశాల సుధాకర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

**కరెంట్ కావాలంటే.. కేసీఆరే రావాలి**

లింగాలఘనపురం: రైతులకు ఉచితంగా నాణ్యమైన కరెంట్ 24 గంటలు కావాలంటే సీఎం కేసీఆరే మళ్లీ ముఖ్యమంత్రిగా రావాలని జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి అన్నారు. మండలంలోని బండ్లగూడెం, నాగారం, గుమ్మడవెల్లి, లింగాలఘనపురం గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన ఇంటింటా ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులకు మూడు గంటల కరెంట్ చాలని సిగ్గు లేకుండా కాంగ్రెస్ ప్రచారం చేస్తోందన్నారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికీ తెలిపే బాధ్యత బీఆర్ఎస్ కార్యకర్తలపై ఉం దన్నారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్ష కార్యదర్శులు బస్వగాని శ్రీనివాస్ గౌడ్, గవ్వల మల్లేశం, విండో అధ్యక్షులు ఎం శ్రీశైలం, ఆర్ ఆంజనేయులు మాజీ జడ్పీటీసీలు గంగసాని రంజిత్ రెడ్డి, పోకల శంకరయ్య, గోసంగి కిష్టయ్య, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు దుంబాల భాస్కర్‌రెడ్డి, ఏదునూరి వీరన్న, బీఆర్ఎస్ నాయకులు బొల్లంపెల్లి నాగేందర్, కత్తుల శ్రీపాల్‌రెడ్డి, చౌదరపెల్లి శ్వేతపూర్ణచందర్, జయరాజేశ్వర్ గౌడ్, డీ గణపతి, కే విజయకుమారస్వామి, శ్రీనివాస్, బాలరాజుగౌడ్, నాగరాజు, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రయ్య, యాదగిరి, కవితావెంకటేశ్, లింగాల వెంకటేశ్, అశోక్, శ్రీనివాస్, కుమారస్వామి, ఎడ్ల రాజు, నాగలక్ష్మి, చొక్కమ్మ, ఊర్మిళ, భాగ్యలక్ష్మి, శ్రీహరి, గంగాధర్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.



లింగాలఘనపురంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ వంశీధర్‌రెడ్డి

## బీఆర్ఎస్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి

చిల్పూరు: మండలంలోని శ్రీపతిపల్లి, కొండాపూర్, లింగంపల్లి, మల్కాపూర్, వెంకటాద్రిపేట, వెంకటేశ్వరపల్లి, తీగలతండా, రాజవరం గ్రామాల్లో నవంబర్ బుధవారం స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి కార్యకర్తల సమావేశంలో పాల్గొని, అనంతరం ఎన్నికల పచారం నిర్వహిస్తారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు సంపత్‌రెడ్డి తెలిపారు. చిల్పూరు మండలంలోని ప్రతి గ్రామంలో గడప గడపకూ తిరుగుతూ బీఆర్ఎస్ చేసిన సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోను తెలుపుతూ నేటి పర్యటనను విజయవతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు భూక్యా రమేశ్‌నాయక్, చిల్పూరు ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, నియోజకవర్గ కోఆర్డినేటర్ పోలెపల్లి రంజిత్‌రెడ్డి, మండల రైతు కోఆర్డినేటర్ జనగామ యాదగిరి, సర్పంచ్‌లు ఉద్దెమారి రాజ్‌కుమార్, ఎద్దెనూరి రవీందర్, లోడెం రజితారవీందర్, కొంగరి రవి, మార్కెట్ డైరెక్టర్ బత్తుల రాజన్ బాబు, మాజీ ఎంపీపీ జగన్మోహన్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ భూక్యా స్వామినాయక్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సంపత్‌రెడ్డి, నాయకులు

## తెలంగాణ గౌడ సంఘం మండలాధ్యక్షుడిగా జగన్నాథం



జగన్నాథం

చిల్పూరు, నవంబర్ 7 : తెలంగాణ గౌడ సంఘం చిల్పూరు మండలాధ్యక్షుడిగా చిన్నపెండ్యాల గ్రామానికి చెందిన తాళ్లపల్లి జగన్నాథంను నియమిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీచేయగా, తెలంగాణ గౌడ సంఘం జనగామ జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజుగౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ సంఘం అభివృద్ధికి కృషి చేస్తూ సంఘం అభివృద్ధిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు జనగామ యాదగిరి, తాళ్లపల్లి మొగిలి గౌడ్, తాళ్లపల్లి ఎల్లయ్య గౌడ్, రాజు గౌడ్, స్వరాజ్‌గౌడ్ పాల్గొన్నారు.

## గృహాల మధ్య నుంచి వైన్స్ దుకాణాన్ని మార్చాలి

చిల్పూరు, నవంబర్ 7 : మండలంలోని చిన్నపెండ్యాలలోని బాలాజీ వైన్స్‌ను గృహాల మధ్యలో నుంచి మార్చాలని వైన్స్ చుట్టుపక్కల ఉన్న గృహాల మహిళలు మంగళవారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ మద్యం షాపును గృహాల మధ్య పెట్టడడం ఇబ్బందికరంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రంలో శాగ రమ, రామగిరి సరోజన, శాగ కొమల, తిమ్మపురం రత్నమాల, శాగ మహేశ్వరి, దేశిని సమ్మక్క, శాగ శామల, తాళ్లపల్లి రజిత, శాగ లలితా, నమోజు ఉమ, మాజీ సర్పంచ్ తాళ్లపల్లి సమ్మయ్య, కనుకటి యాదగిరి, పోలె కొముర య్య, తాళ్లపల్లి ఉప్పలయ్య పాల్గొన్నారు.